ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 01 సంచిక -320 పేజీలు - 08 వెల - 06/- శనివారం 22 ఫిబ్రవరి 2025

# మిర్చి రైతులకు ఊరట..

## మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్లో 25 శాతం ఉన్న సీలింగ్ ఎత్తివేత!

**మిర్చి ఉత్పత్తి వ్యయం మార్కెట్**
**ధరకు మధ్య తేడా సవరింపు**
**ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి**
**శివరాజ్సింగ్ చౌహాన్తో సమావేశం**
**హాజరైన కేంద్రమంత్రులు**
**రామ్మోహన్నాయుడు, పెమ్మసాని**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) : ఏపీలో మిర్చి రైతులకు భారీ ఊరటలభించింది. మిర్చి రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ఢిల్లీలో కేంద్రమంత్రులతో విస్తృత చర్చలు జరుపు తోంది. ఈ క్రమంలోనే కేంద్ర వ్యవసాయ శాఖ ఇవాళ ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు. పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ లో 25 శాతం ఉన్న సీలింగ్ను ఎత్తివేసేందుకు, 75 శాతం మేర కొనుగోలుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. మార్కెట్ ధర ఉత్పత్తి వ్యయం మధ్య తేడాను కేంద్రం భరించనుంది. ఏపీ మిర్చి అంత ర్జాతీయ మార్కెట్ ఎగుమతులపైనా కేంద్రం హామీ ఇచ్చింది. మిగతాది 2లో...

# జగన్‌తో కేసీఆర్ దోస్తీనే జల దోపిడీకి కారణం

**రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**
**జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శ**
**తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగందన్న ముఖ్యమంత్రి**
**కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే పంచాయితీ ఉండకపోయేదన్న రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో జగన్‌ను అధికార లాంఛనాలతో ఆహ్వానించి, పంచభక్ష పరమాన్నం పెట్టారని విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందని ఆరోపించారు. "ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు. మిగతాది 2లో...

# జగన్ ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరు

**పాపాలను ప్రశ్నిస్తారనే అసెంబ్లీకి రానంటున్నారు**
**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**



విజయవాడఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అధికారంలో ఉండగా చేసిన తప్పులను ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపారని మండిపడ్డారు. మిగతాది 2లో...

# గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

**గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై షర్మిల స్పందన**
**రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలంటూ అభ్యర్థుల డిమాండ్**
**ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న షర్మిల**



విజయవాడఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. మిగతాది 2లో...

# కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా




హైదరాబాద్,ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. మిగతాది 2లో...

# ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన

**రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయు -తమిళనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం**



# భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

**. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) జాతీయ విద్యా విధానం కింద హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందంటూ తమిళనాడు ప్రభుత్వం, కేంద్రం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రతి భాష ఒకదానినొకటి సుసంపన్నం చేసిందని అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని మాట్లాడుతూ, భారత భాషల మధ్య ఎప్పుడూ శత్రుత్వం లేదని స్పష్టం చేశారు."భారతీయ భాషలన్నీ ఒకదానికొకటి సుసంపన్న చేసుకున్నాయి. భాషా ప్రాతిపదికగ విభజనలు తెచ్చే ప్రయత్నాలు జరిగినా భారతదేశ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చింది. ఇలాంటి అపోహలకు దూరంగా ఉంటూ అన్ని భాషాల సమున్నతికి పాటుపడటం ఒక సామాజిక బాధ్యతగా మనమంతా గుర్తించాలి. ఆ దిశగానే ఈరోజు మరాఠీ భాషతో సహా దేశంలోని అన్ని ప్రధాన భాషల్లోనూ విద్యను ప్రభుత్వం ప్రమోట్ చేస్తోంది" అని ప్రధాని అన్నారు.మహారాష్ట్ర యవత మరాఠీలోనే హైయర్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, మెడికల్ స్టడీస్ చేస్తున్నరని చెప్పారు. లిటరేచర్ అనేది సమాజానికి అద్దంలాంటిదని, సమాజానికి ఒక నిర్దేశకత్వం చూపుతుందని వివరించారు. మిగతాది 2లో...

# ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల

**వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

**ఇంటర్ బోర్డు వెల్లడి**

# కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది

**వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని**
**వైసీపీ నేతలు, కార్యకర్తల ఫోన్ నెంబర్లు సేకరిస్తున్నారని మండిపాటు**
**చంద్రబాబు బంధువు ఈ పనులు చేస్తున్నారని ఆరోపణ**



# ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన

## రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయు -తమిలనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం



,విజయవాడఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)

చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది.ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.మొత్తంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్ ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టెక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డ్రైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని ట్రై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘూశ్వరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరు

(మొదటి పేజీ తరువాయి

గుడివాడ టీడీపీ కార్యాలయంలో మంత్రి రవీంద్ర శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... దళిత సోదరుని కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలూడదీసి రోడ్డుమీద నిల్చోపెట్టిన... జగన్ ప్రవర్తనలో మార్పు రావడం లేదని ఆక్షేపించారు. జగన్ ఏం మాట్లాడుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉందని అధికారులు చెప్పిన... రాజకీయ స్వార్థానికే జగన్ మిర్చి యార్డ్‌కు వెళ్లారని అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి... ఐ ప్యాక్ చేత జగన్ చేస్తున్న డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు మంత్రి రవీంద్ర కౌంటర్ ఇచ్చారు. బూతులు మాట్లాడటానికైతే ఉద్యోగం అవసరం.. ప్రజాసేవ చేయడానికి ఉద్యోగం కావాలా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షం, అధికారంలో ఉన్న... ప్రజలకు జవాబుదారీగానే తాము పని చేశామని స్పష్టం చేశారు. అవినీతి, అరాచకాలు, విధ్వంసంతో నాశనమైన కృష్ణాజిల్లా... ఖ్యాతిని తిరిగి తీసుకువచ్చేందుకు కూటమి నేతలంతా కలిసి కష్టపడుతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

(మొదటి పేజీ తరువాయి

"న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝార?ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

## పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

విజయవాడఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)

ఇతరులను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదవుతున్నప్పటికీ... కొందరు మాత్రం తమ బుద్ధిని మార్చుకోవడం లేదు. తమకు నచ్చని వ్యక్తులపై అనుచిత పోస్టులు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఎక్స్ వేదికగా పెట్టిన పోస్ట్ కలకలం రేపుతోంది. కుంభమేళాలో తన భార్య అనా, కుమారుడు అకీరా నందన్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, టీటీడీ సభ్యుడు ఆనందసాయిలతో కలిసి పవన్ కల్యాణ్ పుణ్యస్నానాలు ఆచరించిన సంగతి తెలిసిందే.
వీరు పుణ్యస్నానాలు చేస్తున్న ఫొటోను మరో సినీనటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి ఒక ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ పై జనసైనికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేన నేత రిషికేశ్ కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రిషికేశ్ ఫిర్యాదు మేరకు కావలి పోలీసులు కేసు నమోదు చేశారు.

# జగన్ తో కేసీఆర్ దోస్తీనే జల దోపిడీకి కారణం

(మొదటి పేజీ తరువాయి)

"ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పులు మోసింది, ఊడిగం చేసింది కేసీఆర్ కాదా అన్నారు.నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ వేల కోట్ల రూపాయలు మింగారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడితే అది కూలిపోయిందని మండిపడ్డారు. లగచర్లలో గొడవ పెట్టాలని చూశారని, కలెక్టర్‌ను చంపాలని చూశారని సంచలన ఆరోపణలు చేశారు. మా పాలమూరు ప్రాంతానికి పరిశ్రమలు రావొద్దా? ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.గట్టిగా కొడతానని కేసీఆర్ ఇటీవల అంటున్నారని, కొట్టడానికి అదేమైనా ఫుల్లా? హాఫా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కొట్టాల్సింది తనను కాదని, తప్పు చేస్తున్న ఆయన కొడుకు, అల్లుడిని కొట్టాలని వ్యాఖ్యానించారు. గట్టిగా కొడితే తమ పార్టీ కార్యకర్తలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్‌కు ఎంపీ పదవి పాలమూరు ప్రజల బిక్షే అన్నారు.ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే ఓట్లు అడగాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, అందుకు తాము సిద్ధమని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న చోట కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని, డబుల్ బెడ్రూంలు ఉన్న చోట బీఆర్ఎస్ అడగడానికి సిద్ధమా? అని సవాల్ చేశారు. పాలమూరు పేదరికాన్ని చూపించి కేసీఆర్ మార్కెటింగ్ చేసుకున్నారని ఆరోపించారు. తనపై కోపంతో కేసీఆర్ పాలమూరుపై కక్ష కట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులపై తాను దృష్టి సారించానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీటిని తరలించుకుపోతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవలేదని, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ సీట్లు ఒక్కటి కూడా రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు,

# ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల

## వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు ఇంటర్ బోర్డు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)

త్వరలో ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం కానున్న క్రమంలో హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. మార్చి 1, 3వ తేదీల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. ఇక ఇంటర్మీడియట్ బోర్డు అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి సైతం వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ఇటీవల ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధంచిన హాల్ టికెట్లను సైతం వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించింది ప్రభుత్వం. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షల మందికి పైగా విద్యార్థులు.. పరీక్షకు హాజరుకానున్నారు. అయితే ఫీజులు చెల్లించ లేదంటూ విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలు హాల్ టికెట్లు జారీ చేయకుండా.. ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా ఇంటర్ హాల్‌టికెట్లను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు 10వ తరగతి విద్యార్థులు సైతం వాట్సప్‌లోనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి మార్చి 19వ తేదీతో ముగియనున్నాయి. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

## కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది

విజయవాడఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)

కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. తన ఫోన్ ను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తల ఫోన్ నెంబర్లను సేకరిస్తున్నారని దుయ్యబట్టారు. తమ పార్టీకి చెందిన గ్రామ స్థాయి నాయకుల భార్యల ఫోన్ నెంబర్లను కూడా సేకరిస్తున్నారని... వాళ్ల ఫోన్ నెంబర్లతో ఏం పని అని ప్రశ్నించారు. విజయవాడ జైల్లో ఉన్న వల్లభనేని వంశీని... ఆయన భార్య పంకజశ్రీ, పేర్ని నాని, ఇతర వైసీపీ నేతలు ఈరోజు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం మీడియాతో పేర్ని నాని మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫోన్లు ట్యాప్ చేసి బెదిరించాలని చూస్తున్నారని పేర్ని నాని మండిపడ్డారు. తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. విజయవాడ రమేశ్ ఆసుపత్రి వద్ద ఆఫీసు పెట్టి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు బంధువైన ప్రకాశ్ అనే వ్యక్తి అనధికారికంగా ఈ పనులు చేస్తున్నాడని ఆరోపించారు. తప్పులు చేస్తున్న వాళ్లందరినీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలిసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

**(మొదటి పేజీ తరువాయి)** రిటరరీ సదస్సులు, సంస్థలు ఈ దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద భాషా వైవిధ్యం కలిగి ఉందని, భాషా వైవిధ్యం మన ఐక్యతకు ప్రాథమిక ఆధారమని మోదీ అన్నారు. జాతీయ విద్యావిధానంతో త్రిభాషా సూత్రాన్ని విధించే ప్రయత్నంలో తమపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారంటూ తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మిర్చి రైతులకు ఊరట..


(మొదటి పేజీ తరువాయి)

ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ధి కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం



లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు.మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000
పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## 19 వార్డు డ్రైనేజీ కాలువ నిర్మాణం భూమి పూజ కార్యక్రమం-ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):** కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ జోహారాపురం రోడ్డు లక్ష్మీటౌన్ షిప్ నందు 50 లక్షల విలువ గల డ్రైనేజీ కాలువల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం,రామ్ ప్రియ నగర్ లోని మున్సిపల్ పార్క్ ప్రీ క్యాస్ట్ నిర్మాణం కు 5 లక్షలు,వెంకటాద్రి నగర్ లోని సీసీ డ్రైయిన్, కల్వర్టు నిర్మాణం కు 10 లక్షలు,మొత్తం 65 లక్షల విలువ గల భూమి పూజ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనీ కాలనీలలో పర్యటించి మౌలిక సదుపాయాలు వసతులు కల్పించాలని కమిషనర్ గారికి ఆదేశాలు జారీ చేసిన పాణ్య%శ్రీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు గారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గారు,నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ గారు వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి గారు వార్డ్ నాయకులు వివిధ శాఖల అధికారులు,సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల సేవలను అధిష్టానం వినియోగించుకోవాలి

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21(రిపబ్లిక్ న్యూస్)** పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి సేవలను అధిష్టానం వినియోగించుకోవాలని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు, కర్నూలు జిల్లా మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ ఓటమికి ఆంధ్రప్రదేశ్లో జగన్ ఓటమికి షర్మిల కీలకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. దేశంలో ఏ ప్రాంతంలోనైనా ఎన్నికలు నిర్వహిస్తుంటే షర్మిలారెడ్డి ఒక సేవలను వినియోగించుకుంటే అధికార పార్టీ ఓటమిపాలవుతుందని అందుకు నిదర్శనమే తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు నిదర్శనం అన్నారు . అధికార పార్టీపై విమర్శనాత్మకమైన విమర్శలు చేయాలన్న అధికార పార్టీ నేతల ఆగడాలు చెక్ పెట్టాలన్న షర్మిలారెడ్డిని సేవలను వినియోగించుకోవాలన్నారు. త్వరలో జరగబోయే




బీహార్ అస్సాం రాష్ట్రాల్లో ఎన్నికల్లో షర్మిలా రెడ్డి సేవలను ఉపయోగించుకోవాలని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. సాధారణంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను వివిధ హోదాలో ఉన్న వారిని ఎన్నికల ప్రచారంలో భాగంగా వినియోగించుకుంటారని అదేవిధంగా షర్మిలారెడ్డి ఒక సేవలను కూడా అధిష్టానం విని వినియోగించుకోవాలన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ యొక్క సేవలను అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఓటమి పాలు అయిందని ఆయన తెలిపారు. .మమత బెనర్జీ కూడా రాహుల్ గాంధీని దూరం పెట్టుకుంటే అదే దుస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

రాయలసీమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి భేటీ అవ్వాలని ఆయన ఈ సందర్భంగా కూడా డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో గుండ్రేవుల రిజర్వాయర్ పై చర్చించాలని వృధాగా పోతున్న వర్షపు నీరు ను వినియోగించుకుంటే సాగు, త్రాగు కు ఉపయోకరంగా ఉంటుందని రైతుల కష్టాలు తీరుతాయని ఆయన తెలిపారు. గుండ్రేవుల ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ ఇటు రాయలసీమ జిల్లాలకు సాగు త్రాగునీరుకు ఉపయోగపడుతుందని దీనిపై కూడా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను కూడా కలిసి చర్చించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల్లోకి

# మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవు

**ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1**

**మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**








**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)** ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ రాత పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవని జాయింట్ కలెక్టర్ మరియు గ్రూప్- %××% పరీక్షల కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డా.బి.నవ్య,శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు..అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, టాబ్లెట్స్, ఐ ప్యాడ్స్,స్మార్ట్ వాచ్, డిజిటల్ వాచ్, కాల్కులేటర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవీ తీసుకురాకూడదని జేసీ విజ్ఞప్తి చేశారు.. అనలాగ్ వాచ్ లు మాత్రమే అనుమతించబడతాయన్నారు.. అభ్యర్థులు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను కచ్చితంగా తీసుకురావాలని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ ఫోటో ఐడి కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్ వంటివి) ను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు .

ఈనెల 23 వ తేదీన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలకు సంబంధించి ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఉదయం జరిగే పరీక్షలకు 9.45 గంటల లోపు మధ్యాహ్నం జరిగే పరీక్షలకి 2.45 గంటల లోపు హాజరు కావాలని జేసీ తెలిపారు..శారీరక వైకల్యం ఉన్నవారికి స్క్రైబ్ సౌకర్యం ఉందని, అందుకు సంబంధించి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ లేదా సివిల్ సర్జన్ లేదా మెడికల్ సూపరిండెంట్ నుండి పొందిన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని జేసీ తెలిపారు .అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సందేహాలు ఉంటే 08518-277305 నంబరుకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.. ఈ నంబర్ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని జాయింట్ కలెక్టర్ సూచించారు..

# ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు

**మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ రవీంద్ర బాబు**




**కల్లూరు:: ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):**నగరంలో ప్రణాళికబద్ధంగా కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ బి.వై. రామయ్య, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం 19వ వార్డు జోహరపురం రహదారిన రూ.50 లక్షలతో డిస్పోసల్ డ్రైనేజీ నిర్మాణానికి, రాంప్రియ నగర్‌లోని పార్కు స్థలానికి రూ.5 లక్షలతో ఆర్‌సిసి ప్లాంక్స్ ప్రహరీ నిర్మాణానికి, వెంకటాద్రి నగర్ నందు రూ.9.98 లక్షలతో సిసి డ్రైన్, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కూలీరెట్ల జీవో విడుదల చేయాలి

**ఆర్ కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు సివిల్ సప్లై హమాలి యూనియన్**




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 ( రిపబ్లిక్ న్యూస్)** :హమాలీల కూలిరేట్లకు సంబంధించిన పెంచిన కొత్త కూలిరేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ఏపీ సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కర్నూల్ లోని సివిల్ సప్లై హమాలీ యూనియన్ కర్నూల్ ఎం ఎల్ ఎస్ పాయింట్ కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సివిల్ సప్లై హమాలీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణ, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ పాల్గొని మాట్లాడారు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందన్నారు. ఇటీవల కాలంలో పెంచినటువంటి కూలి రేట్లు రూ 25 నుండి 28 సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. బోనస్ స్వీట్స్ కుట్టుకూలీ తో పాటు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బజారి కర్నూల్ ఎం ఎల్ ఎస్ పాయింట్ యూనియన్ సెక్రటరీ సోలమన్ రాజు,శివ, వినయ్,ప్రకాష్,రమేష్,శ్రీను,రాజు, వెంకటేష్ చంద్ర తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రజక కులాన్ని కించపరిచేలా ఏలూరు నగర కమిషనర్ వ్యాఖ్యలు

**చదువుకున్నోడి కంటే చాకలోడు మేలు... అంటూ ఓ వీడియో కాన్ఫరెన్స్ లో ఉద్యోగులపై మండిపాటు**

**.చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం.**

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 ( రిపబ్లిక్ న్యూస్)** ఏలూరు నగర కమిషనర్ భాను ప్రతాప్ ఓ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.. సాటి ఉద్యోగులను మందలించే క్రమంలో .చదువుకున్నోడు కంటే చాకలోడు మేలు. అంటూ రజక కుల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశం అయ్యింది. సదరు వీడియో పలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న తీరు పట్ల రజక వృత్తిదారులు, రజక సంఘాలు తీవ్రంగా పరిగణిస్తున్నారు . కమిషనర్ స్థాయిగల బాధ్యత అధికారికి ఈరకమైన కుల అహంకారంతో కూడిన వ్యాఖ్యలు తగవంటూ. దీనిపై ఇలాంటి దుర్మార్గమైన సామెతలు చెప్పి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని రజకులు పలు రజక




సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామని, సమాజంలో పలు కులాలను ఆయా కులం పేరుతో దూషించడం, సామెతల రూపంలో బాధించే వ్యాఖ్యలు చేయడం తగదంటూ ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు జీవోలు కూడా విడుదల చేసినా.. ప్రభుత్వ ఉద్యోగస్తుల నుండే ఇటువంటి వ్యాఖ్యలు పురవృతం అవ్వడం సిగ్గుచేటు. రజక కులను చాకలోడా అంటూ ఎవరైనా వ్యాఖ్యలు చేయడం నేరం కిందకు వస్తుంది. 20/02/2019 నాడు ప్రభుత్వం జారీ చేసిన జీవో %మీ% - 38 ప్రకారం ఏలూరు నగర కమిషనర్ పై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని , ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరుతూ, అందుకే సామాజిక సేవ వృత్తులుగా ఉన్న వృత్తిదారులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఫర్ మెన్ కళాశాల భవనాన్ని ఉర్దూ యూనివర్సిటీకి కేటాయించరాదు-.ఎస్ఎఫ్ఐ





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఫర్ మెన్) భవనాన్ని ఉర్దూ యూనివర్సిటీకి కేటాయించడం సరికాదని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ వెంకటేశ్వర్లు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి పేద విద్యార్థులు ఇక్కడికి వచ్చి మంచి విద్య అందుతుందని చదువుతున్నారు. ఈ మధ్యకాలంలో హాస్టల్ వసతి కల్పిస్తారని చెప్పిన తర్వాత మరింత మంది పేద విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. అయితే ఉన్నఫలంగా ఫర్ మెన్ భవనాన్ని ఉర్దూ యూనివర్సిటీకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు ఇవ్వడం ద్వారా కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఫర్మేన్ కాలేజ్ భవనాన్ని విద్యార్థులకే కేటాయించి మరింత మంది పేద విద్యార్థులు చదువుకోవడానికి తోడ్పడాలని కోరుకుంటున్నాము. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షులు ఆర్యన్, నగర సహాయ కార్యదర్శి పృద్వి నగర నాయకులు ఖాజావలి, హరి, మురళి, రవి, శేఖర్, మహేష్ , మనోహర్ పాల్గొన్నారు.

# షరతులు లేని ఇంటి స్థలం ఇవ్వండి-సిపిఐ

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు మునగాలపాడు వార్డు సచివాలయం ముందు ఇంటి స్థలం లేని మునగాలపాడు గ్రామ ప్రజలతో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు యు నాగరాజు అధ్యక్షతన ఇంటి స్థలాల ధర్నా జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి సి మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేల మంది ఇంటి అద్దెలు కట్టలేక రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర వస్తువులు కొనలేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించింది కానీ అనేక షరతులు పెట్టడం పేదోడికి అందని ద్రాక్ష పండులా ఇంటి స్థలాన్ని మిగిలింది రాష్ట్ర ప్రభుత్వ ఒకసారి ఆలోచన చేసి అప్లై చేసుకున్న ప్రతి పేదోడికి




ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కొత్త రేషన్ కార్డులను ఇచ్చి తర్వాత ఇంటి స్థలాలు ఇవ్వాలని రేషన్ కార్డుకు ముడిపెట్టి ఇంటి స్థలాలు ఎగ్గొట్టాలని చూస్తే సిపిఐ పార్టీగా చూస్తూ ఊరుకోమని ఇంటి అద్దెలు కట్టే ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం దక్కేవరకు సిపిఐ పార్టీ జెండా పట్టుకుని ఇంటి స్థలాల లబ్ధిదారుల కోసం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇంటి నిర్మాణం లో భాగమైనఇసుక సిమెంటు స్టీలు విపరీతంగా రేట్లు పెరగడంతో మధ్యతరగతి పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు కనుక ఇంటి




నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే ఇసుక సిమెంటు స్టీలు కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని దాని కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని పేద ప్రజలందరూ ఇంటి స్థలం లేని లబ్ధిదారులందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ గీత ముఖర్జీ నగర్ శాఖ నాయకులు రాముడు భాషా ఇస్మాయిల్ అన్వర్ మౌలాలి నాగరత్నం వరలక్ష్మి బుజ్జి యేసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# కమ్యూనిస్టు సాహిత్యానికి ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ప్రాచుర్యం పెరుగుతోంది- గౌస్ దేశాయ్






కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) కమ్యూనిస్టు సాహిత్యానికే ప్రపంచ వ్యాప్తంగా తిరిగే ప్రాచుర్యం పెరుగు తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఉద్ఘాటించారు కర్నూలు నగరంలోని పాతబస్తీ నందు గల హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్ నందు సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్అధ్యక్షతన రెడ్ బుక్ డే ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ వి ఐ లెనిన్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాజ్యం విప్లవం అనే పుస్తకాన్ని ఈ సంవత్సరం మెచ్చుకొని అధ్యయనం పై చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కమ్యూనిజానికి కాలం చెల్లిందని దాదాపు గత మూడు దశాబ్దాలుగా పెట్టుబడిదారీ మేధావులు మీడియా ఊదరగొట్టిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతరాన్ని మిలీనియర్స్ అంటే 2000 సంవత్సరం నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఇప్పటికి వారి వయస్సు 42 45 మధ్య ఉండే తరం దాదాపు కమ్యూనిసానికి కమ్యూనిస్టు ఉద్యమాలకు దూరమైందని కెరీర్ పై వారి దృష్టి కేంద్రీకరించారు అందుకోసం ఉద్యమాలకు పోరాటాలకు దూరంగా ఉన్నారని కానీ నేడు శ్రియా సమర్థతపై ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చు అని సంఘాల ఉద్యమాలు అవసరం లేదని ఇజాలకు కాలం చెల్లిందని టూరిజం ఒకటే మిగిలిందని వ్యంగాస్త్రాలు సన్దించారు. ఈ పాత చింతకాయ పచ్చడి సిద్ధాంతాన్ని చంద్రబాబు నాయుడు లాంటి వారు ఇంకా పట్టుకొని వేలాడుతున్నారు ఈమధ్య ఢిల్లీ పర్యటనలో ఇదే బానిలో మాట్లాడిన మోడీ ఆర్ఎస్ఎస్ ల ఆశీర్వాదం కోసం తాపత్రపడ్డారని ఆవేదన చెందారు ప్రపంచమంతా మారుతోందని కమ్యూనిజానికి కాలం చెల్లిందన్న సిద్ధాంతానికి కాలం చెల్లిందని ఆయన గుర్తు చేశారు పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షేమ నుండే గట్టెక్కడానికి దేవుళ్లను గుడులను భక్తిని కూడా వ్యాపారంగా మార్చి వాడుకుంటున్నారని మరోసారి రుజువు అయింది అని ఆయన వివరించారు అందుకే బాక్సిజం ఇప్పటికి సజీవమైందని అందుకే మార్క్స్,ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్ , మావో, హొచ్చిమిన్ , గ్రాం స్కీ, డిమిట్రో వ్ తదితర విప్లవకారుల రచనలను, ఈ ఎంఎస్ నంబూద్రి పాద్, సుందరయ్య, భగత్ సింగ్, లాంటి యోధులు రాసిన పుస్తకాలను ఇతరం అధ్యాయనం చేస్తే వర్తమాన సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకోవచ్చని ఆయన వివరంగా తెలియజేశారు. సామ్రాజవాదులపై బడా పెట్టుబడుదారులపై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పాలనపై ప్రజలకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న విధానాలపై ఆయన తన వాక్చాతుర్యంతో ఎండగట్టారు .పాలక బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మత ఉన్మాదం పై హిందూ ముస్లింల దళితుల మధ్య చిచ్చులు పెట్టి తన స్వార్ధ ప్రయోజనాల కోసం తమ కుర్చీని కాపాడుకోవడం కోసం కుట్రలో కుతంత్రాలు చేస్తావుందని కార్మిక వర్గం ఎప్పటికప్పుడు పసిగట్టి చైతన్యమై ఎటువంటి పాలకులపై రాజు లేని పోరాటాన్ని చేయాలని కోరారు ఈ రెడ్బుక్ డే కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఏ సుభాన్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్, డి అబ్దుల్ దేశాయ్, కే రామకృష్ణ లు నగర కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, యూనియన్ల నాయకులు, సభ్యులు హాజరయ్యారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని

# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**- గెలుపు కోసం పకడ్బందీ వ్యూహంతో నేతలు ముందుకువెళ్ళాలి..**

**- ఈ పట్టభద్రుల ఎన్నిక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఫ్రీ ఫైనల్ గా భావించి గెలిపించుకోవాలి..**

**- ప్రతీ 50 మంది ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించుకోవాలి..**

**- ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను విస్తృతంగా ప్రచారం చేయాలి..**

**- బోథ్ పట్టణంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బోథ్ ఎన్నికల ఇంచార్జీ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఈనెల 27న జరగనున్న ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గెలుపు కోసం నేతలు పకడ్బందీ వ్యూహంతో ముందుకువెళ్లాలని ఎమ్మెల్సీ ఎన్నికల బోథ్ నియోజకవర్గ ఇంచార్జీ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శుక్రవారం బోథ్ పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆడే గజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కాగా, ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల బోథ్ నియోజకవర్గ ఇంచార్జీ, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. భారాస, భాజాపా కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. పట్టభద్రుల ఎన్నిక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఫ్రీ ఫైనల్ గా భావించి గెలిపించుకోవాలని అన్నారు. పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. ప్రతీ 50 మంది ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మొదటి రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని అన్నారు. ఎలిమినేషన్ ప్రక్రియలో ప్రతి ఓటు కూడా చాలా కీలకమైందని, ఓటర్ మ్యాపింగ్ చేయడం, ఓటర్లను ప్రత్యేకంగా కలవడం ఇలాంటివి చేయాలని సూచించారు. ఈ ఎన్నిక చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరూ చాలెంజ్ గా తీసుకొని సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టేలా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ కూడా ఉన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహించిన... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవియన్స్ డే) ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు వారి యొక్క సమస్యల గురించి ( ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) జిల్లా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు.సిబ్బంది వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవియన్స్ డే ను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మహానంది మండలంలో రేపు రైతులకు విద్యుత్ సరఫరాలో మార్పులు



మహానంది, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):
మహానంది మండలం సబ్స్టేషన్ల పరిధిలోని రైతులకు రాత్రి 12 గంటలకు నుంచి ఇచ్చే విద్యుత్ సరఫరా ప్రతి 3 గంటల ఒకసారి ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శనివారం నంద్యాలలోని 220కేవి సబ్స్టేషన్లో మెయింటెన్స్ కారణంగా,గాజులపల్లెలో 2 ఫీడర్లు, బుక్కాపురంలో 2 ఫీడర్లు, మహానందిలో 1 ఫీడర్, తిమ్మాపురంలో 1 ఫీడర్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు సహకరించాలన్నారు.

## భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు





**మహానంది, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ, అర్చకులు ముందుగా శ్రీ కామేశ్వరీ, మహానందీశ్వర ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన వేలాది భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం...



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బోథ్ మండల కేంద్రంలో గల సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ , చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోక్సో చట్టం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ... పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రధానమంత్రి గారు ఇచ్చిన పిలుపుమేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభారత్ గా మార్చాలని అందరూ చదువు పై శ్రద్ధ చూపి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీపీయు కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నపిల్లల పెళ్లిళ్ల వల్ల జరిగే అనర్థాల గురించి , పిల్లలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పిల్లల భవిష్యత్ ప్రణాళిక ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్ , డిసిపియు ఔట్ రిచ్ వర్కర్ అశ్విని , స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష ఎన్నికల నూతన అధ్యక్షుడుగా రామకృష్ణ





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా అధ్యక్ష ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా అధ్యక్షుడు రామకృష్ణ అభినందిస్తూ మీసాల ప్రేమ్ కుమార్ వారి స్వగృహానికి అల్పాహార విందుకు ఆహ్వానించడం జరిగింది. ప్రేమ్ కుమార్ ఆహ్వానం మేరకు ఇంటికి అల్పాహార విందుకు వచ్చిన వారిని సాదరంగా స్వాగతించి వారిని పుష్ప గుచ్ఛములతో అభినందించి బాల విఘ్నేశ్వరుని బహుకరించడం అయినది. ఈ కార్యక్రమానికి పోలంకి రామస్వామి గీతామాధురి రెడ్డి , మాలతి గ,నాగేశ్వరరావు చంద్రశేఖర్ గారు, సాయి ప్రదీప్ గారు, మధు కిషోర్ రామాంజనేయులు యువరాజు గారు, కిరణ్ గారు, బోయ ప్రకాష్ గారు, రామచంద్ర నాయుడు మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అనంతరం రేపు జరగబోవు మేధావుల సదస్సు గురించి చర్చించడం జరిగినది.


## విద్యారంగ సమస్యలపై మండల కార్యాలయంలో వినతి పత్రాలు





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలో వివిధ విద్యారంగ సమస్యలపై ఈరోజు ఉన్నత విద్య మండలి కార్యాలయంలో చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలిసి అనేక విషయాలు చర్చించి అనంతరం వినతి పత్రాలు

1. కర్నూల్ నగరంలోని క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ఫర్ మెన్ డిగ్రీ కళాశాలలో రూసో నిధులతో నిర్మించిన భవనాలను అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీకి తాత్కాలికంగా అప్పగించాలని ఇచ్చిన ఉత్తర్వులను వెన్నకి తీసుకోవాలని
2. కర్నూల్ నగరంలోనీ సోముసెట్టు నగర్ లో ఒకే భవనంలో ఆయుష్మన్, మదర్ థెరీసా నర్సింగ్ కళాశాలలను, మహిళా హాస్టల్ ను నడుపుతూ ఫీజుల పేరుతో విద్యార్థులను వేదిస్తునందుకు ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని
3. కర్నూల్ నగర శివారులో ఉన్న కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ల్యాబ్ లు లైబ్రరీలు అధ్యాపకులు ఏకపోయిన లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఫీజులు చెల్లించని విద్యార్థులను డిటెన్ చేస్తానని భయాందోళనకు గురిస్తున్నా కళాశా గుర్తింపు రద్దు చేయాలనిఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు.





**పాణ్యం ప్రతినిధి, ఫిబ్రవరి21,ప్రజా రిపబ్లిక్ న్యూస్,** పాణ్యం సమీపంలోని సుగాలి తాండ కొండగుట్టల్లో సారా భట్టీలపై దాడులు చేసినట్లు నంద్యాల ఎక్సైజ్ సిఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు నవోదయ రెండు లో భాగంగా దాడులు నిర్వహించమన్నారు . ఇందులో భాగంగా 600 లీటర్ల సారా తయారీ ఉపయోగించే బెల్లం ఉటా ధ్వంసం చేశామన్నారు. దీంతోపాటు ఐదు లీటర్ల నాటు సారని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు పారిపోయారన్నారు. త్వరలో వారిని పట్టుకుంటామని పేర్కొన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యంతోపాటు గంజాయి ఇతర డ్రగ్ క్రయ విక్రయాలకు సంబంధించి సమాచారం అందజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. నాటు సారా ,మద్యం, గంజాయి, డ్రగ్స్ క్రయవిక్రయాలు అక్రమ రవాణాపై సుగాలి తండాలో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వీటన్నింటికీ దూరంగా తాండావాసులకు ఉంటే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారాలు అందజేయడానికి ఉన్నత స్థాయి అధికారుల ద్వారా కృషి చేస్తామని నవోదయ రెండు లో భాగంగా కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కార్యక్రమం సుగాలి తండాలో చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## శివ నంది క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):-** నవనందుల్లో ఎంతో ప్రసిద్ధిగాంచిన శివ నంది క్షేత్రంలో ఈనెల 26 నుంచి 28 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ శుక్రవారం తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కడప గ్రామంలో వెలసిన శ్రీ శివ నంది దేవస్థానంలో బుధవారం బాగా శుద్ధ త్రయోదశి రోజున రాత్రి లింగోద్భవ సమయమున మూలవరులకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకము అమ్మవారికి సహస్ర కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమంలో అనంతరం తెల్లవారుజామున శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించబడునని ఆయన తెలిపారు. క్షేత్రానికి వచ్చి అక్కడే రాత్రి జాగారం చేసే భక్తుల కాలక్షేపం కోసం ఆరోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆకాంక్షించారు.

## 27న శివనంది క్షేత్రంలో రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):-** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివ నంది క్షేత్రంలో ఈనెల 27న రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి నేతృత్వంలో టిడిపి మండల ఇన్చార్జి నరసింహారెడ్డి స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మరి గారి బలరాముడు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు దాతల సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మద్ది గారి భూపాల్, మేకల నాగేశ్వరరావు, పద్ధతి మేరీ పుష్పాంజలి, మద్దిగారి మల్లికార్జున లు తెలిపారు. 27న పాల పండ్ల విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు వారి తెలిపారు ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిరూ 40 వేలు, రెండో బహుమతి రూ. 30, మూడో బహుమతి రూ 20, నాలుగో బహుమతి రూ. 15 వేలు, ఐదో బహుమతి రూ 10 వేల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనదలచిన రైతులు అదేరోజు ఉదయం చీటీలు ఇవ్వబడతాయని రూ 600 ప్రొఫెసర్ చెల్లించి పోటీల్లో పాల్గొనాలని కోరారు.

## కొత్తూరు సుబ్బరాయున్ని సన్నిధిలో దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పి.గురు ప్రసాద్.

**పాణ్యం, ప్రతినిధి,ఫిబ్రవరి21, ప్రజా రిపబ్లిక్ న్యూస్:**



పాణ్యం ప్రతినిధి, ఫిబ్రవరి21,ప్రజా రిపబ్లిక్ న్యూస్. ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పి.గురు ప్రసాద్ శుక్రవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు సుబ్బ కృష్ణయ్య, నాగేశ్వరయ్య, సూర్యనారాయణ లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ నాగ లింగేశ్వర స్వామి వార్లకు అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు శాలువా శేష వస్త్రములు పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదం వితరణ జేశారు

## జిల్లా కలెక్టర్ కు మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేత

### ఓంకారం క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని వినతి



జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్) : -** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియాను ఓంకారం క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు దేవదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. శుక్రవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్, డబ్ల్యూఏ చైర్మన్ అల్లే ఈశ్వర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున రావులు నంద్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఓంకార క్షేత్ర మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను వారు ఆహ్వానించారు. కాగా ఇటీవల జిల్లా కలెక్టర్ ఓంకార క్షేత్రంలో శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో అక్కడ ప్రసిద్ధిగాంచిన పంచ బుగ్గల కోనేటిని పరిశీలించి కోనేటి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించారు. దీంతో అధికారులు కోనేటికి మరమ్మత్తులు చేయించారు. అంతే కాకుండా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఓంకారం క్షేత్రానికి చేరుకునే భక్తులకు వాహన రాకపోకల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రూ.30 లక్షలు ప్రత్యేక నిధులు కేటాయించి ఓంకారం నుంచి బండి ఆత్మకూరు వరకు రహదారిలో తాత్కాలిక పనులు చేపట్టారు. ఈ క్రమంలో రహదారి మరమ్మత్తులు శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో చేపట్టిన రహదారి విస్తరణ పనులు ఏళ్లు గడిచిన పూర్తి కాకపోవడంతో వాటిని రద్దుచేసి తాత్కాలికంగా ప్రత్యేక నిధులతో ప్రస్తుతం మరమ్మత్తులు చేపట్టారు.

## గ్రూప్ 2 రోస్టర్ పాయింట్ పై ప్రభుత్వం వెంటనే స్పందించాలి -డివైఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 2 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉంటే ఏపీపీఎస్సీ మైన్స్ పరీక్షల తర్వాత పోస్టింగ్ సెలక్షన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని వెబ్ నాట్ రిలీజ్ చేయడం సరైంది కాదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. అభ్యర్థులందరూ పెద్ద ఎత్తున ఆందోళనలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ కోర్టులో రోస్టర్ పాయింట్ లో తప్పులు ఉన్నట్లు ఒప్పుకున్నారు. వాటిని సరి చేయకుండా పరీక్షలు నిర్వహించకండి అని అభ్యర్థులందరూ ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం మొండిగా అభ్యర్థుల వినతిని పట్టించుకోకుండా ఏకపక్ష మరో సమాధానం చెబుతూ ముందుకు వెళ్లడం అంటే అభ్యర్థుల యొక్క ఆవేదనను బాధలను పట్టించుకోకపోవడమే అని తెలిపారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఆరిజంటల్ రిజర్వేషన్లను అమలు చేయాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. రోస్టర్ పాయింట్స్ సక్రమంగా లేకుండా పరీక్షలు నిర్వహిస్తే పరీక్ష రాసిన అభ్యర్థులు కూడా కోట్ల చుట్టు తిరుగుతూ ఉద్యోగాలు లేకుండా ఉండే ప్రమాదం ఉందని అభ్యర్థులందరూ తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం రోస్టర్ పాయింట్స్ సరిచేసిన తర్వాతనే పరీక్షలు పెట్టాలని డిమాండ్ చేశారు. అభ్యర్థుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మొండిగా ముందుకెళ్తుందని ఇలాంటి వైఖరితో ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన సంఘాలు కూడా వారికి మద్దతు వెళ్ళవలసి వస్తుందని హెచ్చరించారు.

## పాములపాడు మండలంలోని,కంబాలపల్లెలో ఘనంగా మస్తాన్ వలి దర్గా ఉరుసు మహోత్సవం:-షేక్.బాదుల్లా సాహెబ్ (ముజావర్)

పాములపాడు ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, కంబాలపల్లె గ్రామంలో ఈ రోజు మస్తాన్ వలి దర్గా ఉరుసు మహోత్సవము ముజావర్ షేక్.బాదుల్లా సాహెబ్, గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించడం జరిగింది.



ఘనంగా జరిగిన మస్తాన్ వలి దర్గా ఉరుసుకు పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్- ఎం.వి. రమణ, కానిస్టేబుల్ జె.యాగంటి, తదితర పోలీసు సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సందర్భంగా మస్తాన్ వలి దర్గా ముజావర్ షేక్.బాదుల్లా సాహెబ్ మాట్లాడుతూ శుక్రవారం ఉరుసు మహోత్సవము సందర్భంగా మధ్యాహ్నం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం భక్తులకు ఎంతగానో ఆకట్టుకుందన్నారు. 22వ తేదీ (శనివారము) ఉదయం 7 గంటలకు జియారత్ నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు,భక్త గ్రేసరులకు, సోదరి, సోదరీమణులందరికీ, గ్రామ పెద్దల కమిటీ కలిసి తీర్థ ప్రసాదములు ఇవ్వబడునన్నారు. ఇది 67వ గంధం నిషాన్ ఉరుసు మహోత్సవానికి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉరుసులో గాజుల, బొమ్మల, తదితర రకాల అంగళ్లు, తినుబండారాల అంగళ్లు, శీతల పానీయాలు తదితర రకాల అంగళ్లు అందరికీ రుచికరమైన పదార్థాలలో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్ జనాబ్ షేక్.బాదుల్లా సాహెబ్ కుమారులు షేక్.కలిముల్లా, షేక్.మస్తాన్, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

**- ఇన్చార్జి డిఇఓ ప్రేమంత్ కుమార్**

**కస్తూరిబా పాఠశాలలో వార్షిక తనిఖీ**




సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఇన్చార్జి డిఈఓ ప్రేమంత్ కుమార్

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):-** కస్తూరిబా పాఠశాలలను జిల్లాలో ఉత్తమశ్రేణి విద్యాలయాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఇక్కడి సిబ్బందిపై ఉందని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాధికారి ప్రేమంత్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక కేజీబీవీ పాఠశాలలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ పై అక్కడి సిబ్బందికి కీలక సూచనలు చేశారు. అలాగే ఉపాధ్యాయ సిబ్బంది బోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు తగిన సూచనలు చేశారు. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ప్రతి అంశాన్ని తెలుసుకోవడం జరిగిందన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాల పట్ల విద్యార్థినిల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడం వంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలు అట్టడుగు వర్గాల బాలికల ఉన్నత చదువులే లక్ష్యంగా పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాంటి పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన ఆహారం అందించి విద్యార్థినీల ఆరోగ్య సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.. విద్యార్థినిలకు మెరుగైన మాన్యమైన భోజనాన్ని అందించి వారి ఆరోగ్య రక్షణ కాపాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ వార్షిక తనిఖీ అన్ని విభాగాలలో జరిగిందని అక్కడక్కడ కొన్ని లోపాలను సవరించుకోవాలని నిర్దేశించామన్నారు. జిల్లా కార్యాలయ మైనేద్రంగా అధికారి లలిత కుమారి వివిధ సబ్జెక్టుల నిపుణులు దస్తగిరి రెడ్డి ,రామ్మోహన్ ,జగన్మోహన్ రెడ్డి,యూనిట్ భాష,జిల్లా బాలికల సంక్షేమ అభివృద్ధి అధికారి లలిత కుమారి, జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాల అధికారి రఘురాం రెడ్డి, జిల్లా బాలికల సంక్షేమ అభివృద్ధి అధికారి సువర్చల, జిల్లా జమా ఖర్చుల తనిఖీ అధికారి శ్రీనివాసులు ,మండల విద్యాధికారులు మోహన్ రెడ్డి, యశోదర, స్థానిక ఎస్ఓ దాక్షాయిని,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజంలో విలువలు పాటించాలి

**విలువలతో కూడిన జర్నలిజంతోనే సమాజ మనుగడ - రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

అమరావతి ఫిబ్రవరి 21(లి రిపబ్లిక్ న్యూస్) : ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో జర్నలిజం వృత్తిలో రాణించాలంటే విలువలు పాటించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.లి లిశుక్రవారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయం వద్ద డిప్లమా ఇన్ జర్నలిజం పూర్తి చేసిన యూట్యూబర్స్ కు ధ్రువీకరణ పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది.జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ (జయ్ యూనియన్) వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. సంజయ్ రెడ్డి, ప్రకాశం జిల్లా దర్శి పట్టణ సాదిక్ సాఫ్ట్ స్కిల్స్ నేతృత్వంలో మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జయ్ యూనియన్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులకు 4 నెలల కాల వ్యవధిలో ఇంటర్మీడియట్ అర్హతతో సర్టిఫికేషన్ కోర్స్ ఇన్ జర్నలిజం, డిగ్రీ అర్హతతో ఒక సంవత్సర కాలం పరిమితి తో డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సు పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.లి లిఉత్తర్ణత పొందిన యూట్యూబ్ న్యూస్ ఛానెల్ జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు.లి లివిలువలతో కూడిన జర్నలిజంతోనే సమాజం మనుగడ సాధిస్తుందని అన్నారు. జర్నలిజంలో పోటీ తత్వం నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ శాటిలైట్ మీడియాలకు ధీటుగా డిజిటల్ రంగంలో కూడా యూట్యూబర్స్, యూట్యూబ్ ఛానళ్లు రాణిస్తున్నాయని అన్నారు.లి లిసమాచారాన్ని క్షణాల వ్యవధిలో ప్రజల చెంతకు వేగంగా చేరవేయడంలో డిజిటల్, సోషల్ మీడియా ముందు ఉన్నదని అన్నారు. అసత్య ప్రచారాలు, ప్రజలను తప్పు దోవ పట్టించే అంశాలను ప్రచారం చేయడాన్ని యూట్యూబర్లు, యూట్యూబ్ ఛానళ్లు పూర్తిగా తమకు తాముగా నియంత్రించుకొని, మెరుగైన సమాజం కోసం భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.లి లిజయ్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి మాట్లాడుతూ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మంత్రికి వివరించారు.నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ కు ప్రభుత్వ గుర్తింపు, సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారని, మంత్రి నారా లోకేష్ కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు, సమాచార శాఖ మంత్రి పార్థసారథికి వినతి పత్రాలు అందించామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి సమస్యలను తెలియజేసేందుకు సహకారం అందించాలని కోరారు. యూట్యూబ్ ఛానల్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ తదితరులు పాల్గొన్నారు.


## సీఎం అన్న భ్రమలోనే జగన్ ఉన్నాడు

**అసెంబ్లీకి రాకుండా జగన్నాటకాలు**

**11 సీట్లు ఇచ్చినా జగన్ వైఖరిలో మార్పు లేదు**


**వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్ కు మాట్లాడే అర్హత లేదు.**

**జగన్ వ్యవహార శైలిపై విరుచుకుపడిన మంత్రి ఫరూక్**



రాజమహేంద్రవరంఫిబ్రవరి 21లి( రిపబ్లిక్ న్యూస్) లిరాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేసిన జగన్ ఇంకా తాను ముఖ్యమంత్రి అనే భ్రమలోనే ఉన్నాడని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. శుక్రవారం రాజమహేంద్రవరం లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో అర్బన్, రూరల్ నియోజకవర్గాలకు చెందిన ముస్లిం సంఘాల నాయకులతో మంత్రి ఫరూక్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సమావేశమయ్యారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో మైనార్టీలకు జరిగిన అన్యాయం, సంక్షేమ నిధులను కేటాయించకపోగా టిడిపి ప్రభుత్వం హయాంలో విడుదల చేసిన నిధులను కూడా నిలిపివేసి వైసిపి చేసిన అరాచక చర్యలపై ముస్లిం సంఘాల నాయకులకు మంత్రి ఫరూక్ వివరించారు. ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఆ పార్టీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్ కు, ఆ పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వ హయాంలోనే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని 2014-2019 లో కేటాయించిన నిధులతో చేపట్టిన పలు నిర్మాణాలు చివరి దశలో ఉన్నప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ నిర్మాణాలను పూర్తి చేయకుండా మైనారిటీల సంక్షేమాన్ని అణగదొక్కిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా బడ్జెట్లో నిధుల కేటాయింపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని స్పష్టం చేశారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. గుంటూరు మిర్చి యార్డుకు ఎన్నికల కమిషన్ నిబంధన ఉల్లంఘించి వెళ్లి షో చేసిన జగన్, తనకు భద్రత కల్పించలేదని , అధికారులను బట్టలూడదీస్తానని బెదిరించడం చూసిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ నైజం ఇంకా మారలేదని అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ అన్నారు.ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మూడు దశాబ్దాల వెనక్కి నెట్టిన జగన్ ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి కూడా రాలేని స్థితిలో ఉన్నాడని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా వైసిపికి రావని అన్నారు. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. మైనార్టీలను ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు కార్యాచరణ బద్ధ ప్రణాళికతతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను ముస్లిం సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

# పవన్ కల్యాణ్ 'హరిహర వీరమల్లు' నుంచి 'కొల్లగొట్టినాదిరో' సాంగ్ ప్రోమో




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న భారీ చిత్రం 'హరిహర వీరమల్లు పార్ట్-1: స్వోర్డ్ ఆఫ్ స్పిరిట్'. ఈ పీరియాడిక్ చిత్రం నుంచి రెండో సింగిల్ రానుంది. ఫిబ్రవరి 24న 'కొల్లగొట్టిందిరో' సాంగ్ రిలీజ్ కానుండగా... నేడు ఆ పాట ప్రోమో విడుదల చేశారు. యూట్యూబ్ లో ఈ ప్రోమోకు రెస్పాన్స్ మామూలుగా లేదు. లైక్స్ మీటర్ పరుగులు పెడుతోంది.

"కోర కోర మీసాలతో కొదమ కొదమ అడుగులతో" అంటూ సాగే ఈ పాటలో పవన్ తో పాటు హీరోయిన్ నిధి అగర్వాల్, నటి అనసూయలను చూడొచ్చు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి అందించిన బాణీలకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల ఈ పాటను ఆలపించారు.

కాగా, హరిహర వీరమల్లు చిత్రానికి అత్యధిక భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించడం తెలిసిందే. ఇంకా చిత్రీకరణ మిగిలుండగానే క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో ఈ చిత్ర నిర్మాత ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. తాజాగా, సాంగ్ ప్రోమో రిలీజ్ లో టైటిల్స్ లో 'దర్శకత్వం జ్యోతికృష్ణ-క్రిష్ జాగర్లమూడి' అని వేయడం గమనించవచ్చు. 'హరిహర వీరమల్లు' చిత్రం మార్చి 28న వరల్డ్ వైడ్ గా థియేటర్లలో విడుదల కానుంది.

# స్టాండింగ్ ఓవేషన్స్ చేసేలా కోర్ట్ : నాని

న్యాచురల్ స్టార్ నాని హీరోగానే కాదు నిర్మాతగా కూడా తన అభిరుచిని చూపిస్తున్నాడు. నాని నిర్మాతగా ఇప్పటికే 3, 4 సినిమాల దాకా వచ్చాయి ఐతే నాని నిర్మాతగా వస్తున్న లేటెస్ట్ సినిమా కోర్ట్. ఈ సినిమాను రామ్ జగదీష్ డైరెక్ట్ చేయగా ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రలుగా నటించారు. సినిమాను నాని సమర్పిస్తుండగా దీప్తి గంటా, ప్రశాంతి నిర్మిస్తున్నారు. రీసెంట్ గా కోర్ట్ సినిమా నుంచి ఒక సాంగ్ రిలీజ్ కాగా అది సూపర్ హిట్ అయ్యింది. ఇక కోర్ట్ సినిమా గురించి మరిన్ని డీటైల్స్ అందించేందుకు మీడియా ముందుకు వచ్చారు నాని అండ్ టీం. సినిమాలో ముఖ్యంగా పోస్కో చట్టం గురిచి చర్చించామని. సినిమాలో మెయిన్ లీడ్ ఎవరన్నది కాదు సినిమా కథ ఏంటన్నది ప్రధానమని అన్నారు. ఈ సినిమా కథ కోసం పోస్కో యాక్ట్ మీద దర్శకుడు రామ్ జగదీష్ చాలా రీసర్చ్ చేశాడని చెప్పారు నాని. లేకుంటే మమ్మల్ని గుర్తు పెట్టుకోరు అంతేకాదు సినిమాకు సంబందించిన మరికొన్ని డీటైల్స్ ట్రైలర్ లో తెలుస్తాయని. ఇక సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ సాధించే అర్హత ఉందని.. ఈ సినిమాకు ఆడియన్స్ స్టాండింగ్ ఓవేషన్ చేస్తారని. సాధారణంగా ఒక సినిమా సక్సెస్ అయితే మనం గెలిచినట్టు అనిపిస్తుందని కానీ కోర్ట్ సినిమా సక్సెస్ అయితే ఆడియన్స్ గెలిచినట్టు అవుతుందని అన్నారు నాని. తను నటించే సినిమాల కథ విషయంలోనే చాలా కేర్ తీసుకునే నాని ఇక



నిర్మించిన సినిమా విషయంలో ఎలాంటి జాగ్రత్త వహిస్తాడన్నది తెలిసిందే. కోర్ట్ సినిమా ముఖ్యంగా పోస్కో చట్టం గురించి చెప్పబోతున్నారని తెలుస్తుంది. ఐతే నాని ఈ సినిమా మీద ఎంత నమ్మకం ఉంటే సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ డిసర్వ్ చేస్తుందని అన్నాడో అర్థం చేసుకోవచ్చు. అదీగాక ప్రియదర్శి చేసిన ఇలాంటి కొత్త ప్రయత్నాలు అన్నీ కూడా మంచి సక్సెస్ సాధించాయి. మరి ఈ కోర్ట్ కూడా వాటి సరసన నిలుస్తుందా లేదా అన్నది చూడాలి. నాని నిర్మించిన కోర్ట్ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నాని కాన్ ఫిడెంట్స్ చూస్తుంటే ఒక మంచి సినిమా తీశామన్నది కనిపిస్తుంది. మరి ఈ కోర్ట్ ని ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారు అన్నది సినిమా వస్తేనే తెలుస్తుంది.

# లవ్ స్టోరీకి సూపర్ కీర్తి సురేష్ రివ్యూ!



'రాయన్' సినిమా తర్వాత ధనుష్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్'. ఈ సినిమాతో ధనుష్ తన మేనల్లుడు పవిష్ నారాయణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. అల్లుడి బాధ్యతను ధనుష్ భుజాలపై వేసుకోవడంతో మొదటి నుంచే ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాలో హీరోయిన్స్‌గా అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్ నటించారు. ముఖ్య పాత్రలో మాథ్యూ థామస్ నటించారు. నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాపై తమిళ సినీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా హీరోయిన్ కీర్తి సురేష్ ఈ సినిమాకు తనదైన శైలిలో రివ్యూ ఇచ్చారు. కీర్తి సురేష్ 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' సినిమా ప్రీమియర్ షో చూశారు. సినిమా చూసిన తర్వాత కీర్తి సురేష్ స్పందిస్తూ.... సినిమాను ఇప్పుడే చూశాను. సినిమా కొత్తగా అనిపించింది. ధనుష్ గారు మరోసారి మీ దర్శకత్వంలో విభిన్నమైన సినిమాను చూసే అవకాశం కల్పించారు. మీ మేకింగ్ స్టైల్ నాకు చాలా నచ్చుతుంది. అదే స్టైల్ ఇందులోనూ కొనసాగింది. సినిమాలో చాలా ఎక్కువ మంది నటీనటులు ఉన్నారు. వారందరినీ చక్కగా చూపిస్తూ, వారి పాత్రలకు ప్రాముఖ్యత కల్పిస్తూ కథను, స్క్రీన్‌ప్లేను నడిపించడం మామూలు విషయం కాదు. అందరిని అలా చూడటం చాలా సంతోషంగా అనిపించింది. స్క్రీన్‌పై పవిష్ ను చూస్తూ ఉంటే ధనుష్ గారిని చూసినట్లే ఉంది. ఆయన యాక్టింగ్, హావభావాలు, డైలాగ్ ఇలా ప్రతిదీ ధనుష్ గారిని గుర్తు చేసే విధంగా చేశాడు. మొదటి సినిమానే అయినా పవిష్ స్క్రీన్‌పై ఒదిగి పోయాడు. ఒక అద్భుతమైన సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టినందుకు అభినందనలు. మాథ్యూ థామస్ గారు మీ పాత్ర చాలా రోజులు గుర్తుండి పోతుంది. సినిమాలో మీ పాత్ర చక్కగా ఆకట్టుకునే విధంగా ఉంది. ప్రియాంకా మోహన్ నీ డాన్స్ చాలా బాగుంది. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ ఆకట్టుకున్నారు. సినిమా సక్సెస్ టాక్ తెచ్చుకున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అంటూ కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది. ధనుష్ గత చిత్రాలతో పోల్చితే ఈ సినిమా పూర్తి విభిన్నంగా సాగింది. లవ్ స్టోరీని పెద్ద పెద్ద యాక్షన్ సన్నివేశాలతో, ట్విస్ట్‌లతో కాకుండా సింపుల్‌గా సరదాగా కూడా చెప్పవచ్చు అని ధనుష్ ఈ సినిమాతో నిరూపించారు. సినిమాకు నెటిజన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. తెలుగు లో ఈ సినిమాను జాబిలమ్మ నీకు అంత కోపమా అనే టైటిల్‌తో విడుదల చేశారు. పెద్ద సినిమాలు లేకపోవడంతో ధనుష్ అభిమానులు ఎక్కువ

# అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారనే వార్తల్లో నిజం లేదు

## మెగాస్టార్ టీమ్ స్పందన



మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారంటూ ఉదయం నుంచి వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ తెల్లవారుజామున ఆమెను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. తల్లి అనారోగ్యం విషయం తెలిసి విజయవాడ నుంచి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారని కూడా వార్తలు వచ్చాయి. పవన్ కల్యాణ్ విజయవాడలో ఈ రోజు కార్యక్రమాలను, అధికారులతో సమీక్షలను రద్దు చేసుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారనే వార్తలపై చిరంజీవి టీమ్ స్పందించింది. ఆ వార్తల్లో నిజం లేదని తెలిపింది. కేవలం సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగానే ఆమెను గత వారం ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని వెల్లడించారు.

# చిరంజీవి ప్రోత్సాహం మరువలేనిది : సందీప్ కిషన్



మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్ట్‌లు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రంలో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. ఆ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టామంతే. వరుస ప్రాజెక్ట్‌ల వల్ల నా డేట్స్ సర్దుబాటు చేయడం వీలుపడలేదు. త్వరలోనే ఆ సెట్‌లోకి అడుగుపెడతా. 'మజాకా' షూట్ సమయంలో ఓసారి అనుకోకుండా అగ్ర కథానాయకుడు చిరంజీవిని కలిశాను. మా మధ్య మంచి అనుబంధం ఉంది. 'మజాకా' కథ చేస్తున్నందుకు నన్ను మెచ్చుకున్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్‌తో నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా అని చెప్పారు.

# మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# రాకాసి డేంజర్ గేమ్స్





## పబ్జి ఫియర్ ఫైర్ గేమ్ లతో
## ఛిద్రం అవుతున్న చిన్నారుల జీవితాలు
## గంటల తరబడి గేమ్స్ ఆడుతున్న
## పట్టించు కోని తల్లి దండ్రులు
## రక రకాల జబ్బులతో బాధ పడుతున్న వైనం
## చదువుమీద తగ్గిపోతున్న మక్కువ

**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్ ):**

పబ్జి, ఫియర్ ఫైర్ తో పాటు మరిన్ని రాకాసి ప్రమాధాకరమైన గేమ్ లు వేలాది మంది చిన్నారుల జీవితాలు ఛిద్రం చేస్తున్నాయి. ఈ గేమ్స్ ఆడటం వల్ల చిన్నారుల్లో మానసిక వత్తిడి పెరిగిపోయి ఆందోళనకు గురి అవుతున్నారు. స్కూల్ నుండి రాగానే గంటలు తరబడి ఈ గేములు ఆడుకుంటున్న తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. కొంతమంది చి న్నారులు రకరకాల జబ్బులతో బాధపడుతున్నారని డాక్టర్ లు చెబుతున్నారు. మరికొంత మంది ఆసుపత్రుల్లో చేరుతున్నారు. మరి కొంతమంది చిన్నారులకు చదువుపై శ్రద్ధ తగ్గిపోతుందని పరీక్షలు కూడా సరిగా రాయలేక పోతున్నారు. తల్లిదండ్రులు ఈ విషయం మీద తగిన చర్యలు తీసుకుంటే ఈ వత్తిడి నుండి తమ పిల్లలను ఈ సమస్య నుండి బయట పడేసే అవసకాశం లేక పోలేదు. 12 ఏండ్లు వయసున్న చిన్నారులు ఎక్కువ ఈ గేమ్స్ కు బానిసలు అవుతున్నారు.

ఈ ఆటలు ఆడడంలో చూపిస్తున్న శ్రద్ధ చదువుపై చూపడం లేదని తెలుస్తుంది. ఆదివారం వస్తే చాలు5 మంది గ్రూప్ గా కూర్చొని ఈ ఆటలు ఆడుతూ కేకలు వేస్తూ గంటల తిరబడి ఆడుకుంటున్నప్పటికీ తల్లిదండ్రులు వారిని కంట్రోల్ చేయడంలో సరైన నిర్ణయం తీసుకోవడం లేదని విమర్శనం వెళ్ళు వెతుతున్నాయి. ఒక ఆదివారం కాకుండా ప్రతిరోజు సాయంత్రం కాగానే చిన్నారులు యువకులు ఈ ఆటల పైనే ఎక్కువ మక్కువ చూపుతున్నారు.

### గంటల తరబడి గేమ్స్... రోగాల బారిన చిన్నారులు

గంటల తరబడి సెల్ ఫోన్ లో గేమ్స్ ఆడుతూ చిన్నారులు లేనిపోని రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ నిర్లక్ష్యం వల్ల వేలకు వేలు డాక్టర్లకు తగలెస్తున్నారు. తమ పిల్లల మీద దృష్టి పెట్టలేక పోవడం ఇందుకు ప్రధాన కారణం. ఎక్కువ శాతం 10 ఏండ్లు నుండి 16 ఏండ్ల పిల్లల అందరి చేతుల్లో సెల్ ఫోన్ లు గంటల తరబడి ఉంటున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు సగం తమ పిల్లలను చెడగొడుతున్నారు. పిల్లల చేతికి సెల్ ఫోన్లు



ఇవ్వకుంటే కొంత ఈ ప్రభావం కొంత తగ్గించ వచ్చు. పిల్లల ఆరోగ్యం పాడవడం కాకుండా ఉండటం కాకుండా చదువు కూడా ముందుకు సాగుతుంది.

### ప్రమాదకరమైన రీల్స్ చాటింగులు

సామాజిక మాధ్యమాలు చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తున్నాయని మేధావి వర్గం భావిస్తుంది. ముఖ్యంగా యువకులు తమ విలువైన సమయాన్ని వృధా చేస్తూ ఎందుకు పనికిరాని ప్రమాదకరమైన వీడియో గేమ్స్, రీల్స్, చాటింగులతో జేజేతుల ఆరోగ్యాన్ని బుర్రను పాడు చేసుకుంటున్నారు. పనికి రాని బెట్టింగులు, లోన్ యాప్లతో ప్రమాదంలో చిక్కుకుంటున్నారు. ఒక్కక్క సారి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ఇంతటి ప్రమాదమైన యాపులు సెల్ ఫోన్ నుండి తొలగిచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. యువకులే కాకుండా పిల్లలు కూడా ఈ ఉచ్చు లో పడి కొట్టుమిట్టాడుతున్నారు.

### ప్రభుత్వాలు తగిన చర్య తీసుకోవాలి


పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చాలామంది పిల్లలు గంటల తరబడి ఫోన్ చూస్తూ సామాజిక మాధ్యమాలకు బానిసరావుతున్నారు. ఇటువంటి చర్లను అడ్డుగట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరం జూన్ మాసంలో టిక్టాక్ తో సహా 58 అప్లికేషన్ లను నిసేదించినప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదు. ఆ తర్వాత కూడా 118 చైనా యాపులను కూడా



నిషేధించింది. చాలా మంది చిన్నారులు ఈ సెల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారు. చిన్నారులు తమ విలువైన సమయాన్ని దాదాపు రోజుకు మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు గేమ్స్ ఆడుతూ గడిపేస్తున్నారు.

### మానసిక శరీరక సమస్యలు

సామాజిక మాధ్యమాలు రెండు వైపుల అవి చిన్నారుల్లో విజ్ఞానాన్ని సృజనాత్మకతను పెంపొందించడానికి దోహద పడతాయి. సవ్యంగా వినియోగించకపోతే మానసిక శారీరక సమస్యలు తలెత్తే



అవకాశం ఉంది. అంతే కాకుండా డిజిటల్ మోసాలకు గురు కావాల్సి వస్తుంది. చూసినప్పుడు సోషల్ మీడియా అధిక శాతం దుర్వినియోగమే అవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. వాటిని నియంత్రించేందుకు చాలా దేశాలు గతంలో అనేక ప్రయత్నాలు చేసినా పెద్దగా లాభం లేకపోయింది. 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం 15 ఏళ్ల లోపల పిల్లలు తమ్మ తల్లిదండ్రులు లేకుండా సామాజిక మాధ్యలను వాడటాన్ని నిషేధించింది. కానీ ఏది పూర్తి స్థాయిలో అమలు కాలేదు. కొద్ది స్థాయిలో మాత్రమే అయితే ప్రజలు అడ్డదారిలో వినియోగించేందుకు పాలు పడుతున్నారు. అడ్డుదార్లను వెతుకుతుకు తున్నారు. సోషల్ మీడియాలు వినియోగించేందుకు 13 ఏళ్ల వయసు ఉండాలంటూ నార్వే ప్రభుత్వం నిబంధన వినించింది. ఆ తర్వాత అక్కడ జరిగిన సర్వే లో దాన్ని ఎవరూ పాటించడం లేదని తేలిపోయింది. పైగా ఇక్కడ ఇంటర్నెట్ వినియోగిస్తున్న వారిలో 70% మంది 11 ఏళ్ల లోపు వయసు ఉన్న వారే అని తెలుస్తుంది. పిల్లలు రాత్రి 10:30 నుంచి ఉదయం 6:00 వరకు ఇంటర్నెట్ వినియోగించకూడదని ఆంక్షలు విధించారు.ఇది కూడా బూడిదలో పోసిన పన్నీరు బాగా మారింది.

### సామాజిక మాధ్యమాలను నిషేదించడం తేలిక అయిన పని కాదు

సామాజిక మాద్యమాలు చిన్నారులు వినియోగించ కుండా నిషేదించడం అంత తేలిక అయిన పనికాదు. ఇది అమలు చేయాలంటే సాంకేతికపరమైన మౌలిక సౌకర్యాలు అవసరమవుతాయి. ఇంటర్నెట్ వినియోగించడంలో వయసు ధ్రువీకరణ పక్కాగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భారత వటువంటి దేశాల్లో అటువంటి నిర్ణయాలు తీసుకోవడానికి అమలు చేయడానికి చాలా సమయం పడుతుందని తెలుస్తుంది.అంతవరకు ఈ సమస్య మరింత పెద్దది కాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి. పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఏం చేస్తున్నారు. అనే దానిపై వారు దృష్టి పెట్టాల్సి ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో ప్రణాళికలు డిజిటల్ రూపంలో చోటు ఇవ్వాలి. సోషల్ మీడియా వల్ల కలిగే లాభ నష్టాలు మంచి చెడులగురించి పాఠ్యాంశాల ద్వారా పిల్లలకు వివరించాలి.

# కృష్ణానది యాజమాన్య బోర్డు విజయవాడలో ఏర్పాటు రాయలసీమకు ఉరితాడే..

## కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలి.. - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి

నంద్యాల ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) : కృష్ణా నది యాజమాన్య బోర్డును విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనపై రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా, రైతు సంఘాలు భగ్గుమన్నాయి. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరందించేటప్పుడు ఆ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టుతో అనుబంధం తెగిపోయినప్పుడు కృష్ణానది యాజమాన్య బోర్డును శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలి. కానీ అధికార పార్టీల కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం వెనుకబడిన రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను తుంగలో తొక్కి విజయవాడలో ఏర్పాటు చేయడానికి పూనుకుంటే ఇదేమని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కేసులకు భయపడి నోరుమూసుకుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆరోపిస్తోంది. 2021 లో అప్పటి వైసిపి ప్రభుత్వం కృష్ణా నది యాజమాన్య బోర్డును విశాఖలో ఏర్పాటు చేయాలని ప్రకటించినప్పుడు తెలుగుదేశం పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు విజయవాడ వేదికగా కర్నూలులోనే కె ఆర్ ఎం బి ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేసారని నేడు అదే తెలుగుదేశం పార్టీ అధికార పీఠం ఎక్కగానే మాటమార్చి విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆ పార్టీ నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ నెల 9, 10 తారీఖులలో విజయవాడలో అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సిపిఐ కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో అఖిలపక్ష నాయకులు జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడుని కలిసి కె ఆర్ ఎం బి ని కర్నూలులో ఏర్పాటు చేయకపోతే రాయలసీమకు ఉరితాడు వేసినట్లేనని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కె ఆర్ యం బి ని కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రకటనపై బొజ్జా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కృష్ణా నదీ జలాల సక్రమ నీటి పంపిణీకి, కె ఆర్ యం బి ప్రవేశ పెట్టిన శ్రీశైలం ప్రాజెక్టు రూల్ కర్వ్ అమలు కావాలంటే కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ శు క్రవారం నంద్యాలలో మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాలు, రైతు నాయకులు నిర్వహించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి నీటి హక్కుల వినియోగంలో పాలకుల వైఫల్యం వలన రాయలసీమ తీవ్రంగా నష్టపోతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం శ్రీశైలం ప్రాజెక్టుకు 1562 టి ఎం సి ల నీరు వచ్చి చేరితే సాగర్ కు హక్కు వున్న 264 పి ఎం సి ల నీరు దిగువకు




వదిలి మిగిలిన నీటిని శ్రీశైలం రిజర్వాయర్ లో నిల్వ వుంచాల్సిన ప్రభుత్వం 1200 టీ ఎం సి నీటిని దిగువకు వదిలి శ్రీశైలాన్ని ఎండగట్టి రాయలసీమ గొంతు కోసారని తీవ్రంగా విమర్శించారు. సాగర్ ఆయకట్టుకు ఎన్ని నీళ్ళివ్వాలో అన్ని నీళ్ళను మాత్రమే విద్యుత్ ఉత్పత్తి ద్వారా నీటిని విడుదల చేయాలని చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికీ చట్టాన్ని ఉల్లంఘించి వందలాది టీ ఎం సి నీటిని దిగువకు వదలడం ఏ మేరకు సబబని, చట్టాలను గౌరవించాల్సిన ప్రభత్వమే చట్ట ఉల్లంఘనలకు పాల్పడటాన్ని ప్రజలు హర్షించరని, ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని బొజ్జా ప్రశ్నించారు.విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని తరలిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వానికి దాసోహపడుతున్నాయని ఇది కేవలం తెలంగాణలో తమ రాజకీయ అస్తిత్వం కోసం ఒక పార్టీ, ఆస్తుల భధ్రత కోసం ఇంకొక పార్టీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని ఎండగట్టారు.

కృష్ణా జలాలలో సక్రమ నీటి పంపిణీ జరుగాలన్నా, రూల్ కర్వ్ అమలు కావాలన్నా, తెలంగాణా జల దోపిడిని నిలువరించాలన్నా కృష్ణా నది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలని బొజ్జా డిమాండ్ చేశారు. కె ఆర్ ఎం బి ని విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ప్రకటనపై రాయలసీమ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతోందని, రాయలసీమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుని కర్నూలులో ఏర్పాటు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.రాయలసీమ ప్రజాప్రతినిధు లు కే ఆర్ ఎం బి ని కర్నూలులో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు కె ఆర్ ఎం బి కర్నూలులో ఏర్పాటుకై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అందులో భాగంగా ఈ నెల 25 న వేలాదిమంది ప్రజలతో నంద్యాల పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని బొజ్జా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కే డి సి సి డైరెక్టర్ బెక్కం రామసుబ్బారెడ్డి, మిల్క్ డైరీ డైరెక్టర్ ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక కన్వీనర్ ఆకుమల్ల రహీం, సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కార్మిక నాయకులు షణ్ముఖరావు, నిమ్మకాయల సుధాకర్, రైతు నాయకులు జయరామిరెడ్డి, కొమ్మా శ్రీహరి, ముక్కమల్ల భాస్కర్ రెడ్డి, నసరుల్లాఖాన్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, జూపల్లె గోపాల్ రెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, రామ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి, గాయకులు చిన్న నారాయణ గౌడ్, ప్రజాసమస్యల పోరాట కమిటీ అధ్యక్షులు మహబూబ్ భాష పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com